19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 18 మే 2025 | పేజీలు : 8

## కాళేశ్వరం త్రివేణి సంగమం మహా అద్భుతం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్) మే 17.:** సరస్వతి పుష్కరాలు గోదావరి, ప్రాణ హిత అలాగే సరస్వతి అంతర్వాహిని మూడు నదుల సంగమం 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి పుష్కరాలు కాళేశ్వరంలో అద్భుతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం సరస్వతి ఘాట్ లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్ర దానం నిర్వహించారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ లో స్నానమా చరించి కాళేశ్వర శివాలయంలో కుటుం బ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, శాసన సభ్యులు మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఉప ముఖ్యమంత్రి -మిగతా 2లో







# భూభారతి చట్టం... రైతుల చుట్టం

- 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం చేశాం
- భూ భారతి దేశానికి రోల్ మోడల్
- ధరణితో రైతులు అరిగోసపడ్డారు
- జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం
- రైతులను అధికారులు ఆత్మీయంగా..అక్కున చేర్చుకోవాలి
- త్వరలో ధర్మపురికి ఆర్డిఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల మంజూరు
- ఎండపల్లి, బీర్ పూర్ లకు మండల కార్యాలయాల మంజూరు
- రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 17 :** భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నామన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ -మిగతా 2లో

### పుష్కరాలు విజయవంతంలో

## మంత్రి శ్రీధర్ బాబు కీలక పాత్ర

**-వ్యవసాయ చేనేత పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్ )మే 17. :** సరస్వతి పుష్కరాల విజయవంతంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కీలకపాత్ర వహించారని అలాగే ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని రాష్ట్ర వ్యవసాయ చేనేత పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆయన శనివారం కాళేశ్వరంలోని సరస్వతి పుష్కరాల్లో పుష్కర స్నానం ఆచరించారు.సరస్వతి నది అంతరవాహిని అయినటువంటి త్రివేణి సంగమంలో ఘనంగా సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా ఉదయం 10 గంటలకు కాళేశ్వరం-మిగతా 2లో

### శిశు మందిర్‌లో

## సీబీఎస్ఈ అమలు భేష్

- నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం
- పూర్వ విద్యార్థులూ, దాతలారా.... శిశుమందిర్ కు సహకరించండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 17:** కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు.ఈరోజు ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను-మిగతా 2లో

## కంచర్లలో ఇద్దరికి డెంగ్యూ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 17 :** వీర్నపల్లి మండలంలోని కంచర్ల గ్రామంలో ఇద్దరికి డెంగ్యూ వ్యాధి సోకి నట్లు సమాచారం.గ్రామానికి చెందిన పర్సరాములు,శశికళ లకు నిర్వహించిన రక్త పరీక్షలో డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారణ అయినట్లు తెలిసింది.శశికళ అనే 13 ఏళ్ల బాలికకు డెంగ్యూ నా కాదా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వైద్యులు పూర్తిగానిర్ధారణ కు రాలేక పోతున్నారు. కాగా గతంలో కూడా కంచర్ల గ్రామంలో అనేక మంది డెంగ్యూ బారిన పడటం తో జిల్లా వైద్యాధికారులు చాలా రోజులు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్య చికిత్సలు అందించడం, డెంగ్యూ ప్రభల కుండా చర్యలు చేపట్టారు.

## ఎల్‌వోసీ మంజూరు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17. :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెకు చెందిన పిడుగు రాములు కు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 2,50,000 రూపా యల ఎల్ఓసిని మంజూరు చేయించారు. అనారోగ్య సమ స్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందు తూ ఆర్థిక స్తోమత లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి ద్వారా ఎల్ఓసిని మంజూరు చేయించి బాధితునికి అందజేయడం జరిగింది. 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సి మంజూరు చేయించిన శ్రీధర్ బాబుకు రాములు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఆదుకుంటానని ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు.

## శిశు మందిర్‌లో సీబీఎస్ఈ అమలు భేష్

మొదటి పేజీ తరువాయి... సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి %జదీూజు% ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశు మందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# భూభారతి చట్టం.. రైతుల చుట్టం..

**మొదటి పేజీ తరువాయి....** రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తహసీల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమము ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. ధరణిలో ఉన్న లోపాల వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేకపోయాయని, గత ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు పది లక్షల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్లోనే ఉంచింది తప్పా పరిష్కారం చూపలేకపోయిందన్నారు. భూభారతి చట్టంలో ట్రిబ్యూనల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరిచామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా భూమిని సర్వే చేసుకునే రైతులకు సంబంధించి పాసుబుక్ లో మ్యాపులను పొందుపరుస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను కూడా పొందుపరుస్తామన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు రాకుండా కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు..కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు మెప్పు పొందే చట్టమని, అద్భుతమైన భూభారతి పథకాన్ని రైతులంతా చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం.... ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. రైతులు ఇబ్బందులు పడకుండా వారి భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు తెచ్చిన ధరణి వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల రైతులు అరిగోషపడ్డారని, భూభారతి చట్టం రైతులకు చుట్టమని చెప్పారు. రైతులు చట్టాన్ని ఉపయోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ధర్మపురి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకోసం మంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గంలో సాగునీటిని అందించకుండా కేసీఆర్ హరీష్ రావు తమ సొంత ప్రాంతాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. నాడు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల అండదండలతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

## కాళేశ్వరం త్రివేణి సంగమం మహా అద్భుతం

**మొదటి పేజీ తరువాయి....** మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు బాగా చేశారని తెలిపారు. ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు వచ్చి ఈ పవిత్రమైన పుష్కర స్నానాలను ఆచరిస్తూ, సరస్వతి అమ్మవారిని దర్శించుకుని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలకు లక్షలల్లో భక్తులు కాళేశ్వరం వచ్చి పవిత్రమైనటువంటి స్నానం చేస్తున్నారని అన్నారు. సరస్వతి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారికి సర్వ విజయాలు సాధిస్తారనే నమ్మకంతో పాటు చేసిన తప్పులు, పొరపాట్లు, పాపాలన్నీ తొలగిపోతాయని, మంచి మనసుతో అమ్మవారిని కోరుకుంటే అన్ని సవ్యంగా, సక్రమంగా జరుగుతాయని నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి రోజు వచ్చి పుష్కరాల కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. మంథిని శాసన సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. తాను రెండో రోజు సరస్వతి అమ్మవారిని దర్శనం చేసుకున్నానని, అమ్మవారిని ముక్తీశ్వర స్వామిని కోరుకొన్నది ఒకటే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నదులు సక్రమంగా పారుతూ పాడి పంటలతో తెలంగాణ ప్రభుత్వం విరాజిల్లాలని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మన రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఈ పవిత్ర పుష్కరాలు సందర్భంగా అమ్మవారిని కోరుకుంటున్నానని తెలిపారు.

## పుష్కరాలు విజయవంతంలో...

**మొదటి పేజీ తరువాయి....** చేరుకున్న మంత్రి త్రివేణి సంగమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, భూపాలపల్లి, రామగుండం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ లతో పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతను దర్శించుకున్నారు. తదుపరి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని సరస్వతి పుష్కరాలు సందర్భంగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం. మొట్ట మొదటి పుష్కరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను కూడా సరస్వతి పుష్కరాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పనులన్నీ ఇప్పటి నుండే చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసుకుని గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు.



సరస్వతి. పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం 11 గంటలకు. మంత్రి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో, వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మహదేవుని ఆలయ పునఃప్రతిష్ఠ మహొత్సవం

**-ఆలయ ప్రాంగణంలో పూజలు ప్రారంభించిన హంపి పీఠాధిపతి విరుపాక్ష స్వామి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని పాలరేవు గోదావరి నది తిరం లోని వేములకుర్తి అలయకమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారాన్ని



తిసుకోని అలయ గర్భగుడి ముందు నుతన మండపం,అలయం లో అన్నపూర్ణ దేవి మాత నుతన విగ్రహం ,ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం ప్రారంభమైయ్యయి. పుజాకార్యక్రమాలను హంపి పిఠదిపతి విరుపాక్ష భారతి స్వామి పారంభించారు. గణపతి, అన్నపూర్ణదేవి, నాంగేంద్రుడు, సుర్య భగవనుడు,నంది, శివలింగంతో పాటు గరుడ విగ్రహలను పునఃప్రతిష్ఠపన లు చేయ్యన్నారు. గణపతి హొమంను చౌట్ పల్లి యజ్ఞ అర్చకులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యులు ల అధ్వర్యంలో జరిగాయి. మరోరెండు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించన్నారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 17 :** జగిత్యాల నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రతి గ్రామంలో, వార్డుల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో స్థలాలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. జగిత్యాల పట్టణ, నియోజకవర్గంలో ఇప్పటి వరకు లబ్దిదారులను గుర్తించడానికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయలేదని, వెంటనే వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీలను నియమించి క్షేత్రస్థాయిలో లబ్దిదారులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో రెండు పడకల ఇండ్ల నిర్మాణంలో భాగంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు 700 మంది తమ స్థలాలను కోల్పోయారని, వారికి డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పించి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఆర్థిక స్థోమత లేకపోవడంతో నిర్మాణాలు పూర్తి చేసుకోలేదని, వారికి ప్రభుత్వం చేపట్టిన మోడల్ ఇంటి నిర్మాణం చేపట్టి లబ్దిదారులకు అందించాలని లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్‌గా ఎంపికైన అభయ్ రాజ్

**చురకలు విలేకరి, రాయికల్, మే17 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు బోధన పరమైన శిక్షణ,కరదీపికల రూపకల్పన చేయుటకు రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ గా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి రాము శనివారం తెలిపారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సబ్జెక్టు వారీగా రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ లను మౌఖిక పరీక్ష



నిర్వహించగా పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో ప్రథమ స్థానంలో నిలిచిన అభయ్ రాజ్ ను ఎంపిక అయినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ అందించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాల పరిశీలనకు గాను అభయ్ రాజ్ ను నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు రాష్ట్ర స్థాయి పరిశీలకులుగా ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రాము,జిల్లా సెక్టోరియల్ అధికారులు కొక్కు రాజేష్,చిప్ప సత్యనారాయణ, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు,ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి తదితరులు అభయ్ రాజ్ ను అభినందించారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**-రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి**

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 17 :** పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో భూభారతి సదస్సుకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్



కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి, పట్టు శాలువాలతో సన్మానించి పెన్షనర్స్ సమస్యలను విన్నవించారు. పెండింగ్ డి.ఏ.లు,పెన్షనర్స్ కు రిటైర్మెంట్ ప్రయోజనాలు,ఈ.హెచ్.ఎస్. అమలు,సీ.పి.ఎస్.రద్దు,పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఐ.ఏ.ఎస్.అధికారులతో కూడిన కమిటీని ప్రభుత్వం నియమించిం దన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ టి.పి.సి.ఏ. రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,గౌరవ సలహాదారు కే.కృష్ణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజే శ్వర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 17 :** మెట్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మెట్ పల్లికి చెందిన గంధం సంజన కి మంజూరైన 1,00,000/- ఒక లక్ష రూపాయల విలువగల ఎల్ఓసితో పాటు..మెట్ పల్లి కి చెందిన కూన నర్సమ్మ కి మంజూరైన 1,10,000/- ఒక లక్ష పదివేల రూపాయల విలువగల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**-మంత్రి పొంగులేటికి విన్నవించిన పిఆర్టీయూ నాయకులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 17 :** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ శనివారం పిఆర్టీయూ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిఆరియూ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలల్లో పదవి విరమణ ద్వారా ఖాళీ అయిన ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను విద్యాసంవత్సరం ఆరంభానికి భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆరియూ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవిఎన్ రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దన్నపునేని వేణుగోపాల్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగాన్ని ఆరికట్టాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 17 :** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ ఆస్తుల్లో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. జగిత్యాల మున్సిపల్ సాధారణ నిధులతో ప్రైవేట్ ఆస్తి కెడిసిసిలో గ్రంథాలయానికి సంబంధించి సిసి ఫ్లోరింగ్, జీఐ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారని, మున్సిపల్ సాధారణ నిధులు అత్యవసరంగా ఉండే రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, వాటర్ సప్లయ్, సానిటేషన్ విభాగాలకు ఉపయోగించాల్సిన నిధులను ప్రైవేట్ ఆస్తుల్లో వాడటం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, నిధుల దుర్వినియోగాన్ని ఆరికట్టాలని ఆమె లేఖలో పేర్కొన్నారు.

## కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 17 :** మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి దంపతులు కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 8న కొమిరెడ్డి జ్యోతిదేవి వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు కోమి రెడ్డి రాములు, కోమి రెడ్డి జ్యోతిదేవిల కాంస్య విగ్రహాల ఏర్పాటుకు ఒ కమిటిని ఏర్పాటు చేసి, విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొమిరెడ్డి దంపతుల విగ్రహాల ఏర్పాటుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు రావాలని కోరారు.

# బాలసదన్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 17 :** జగిత్యాల పట్టణ కేంద్రంలోని బాల సదన్‌ను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వెంకటమల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ సందర్శించారు.న్యాయవిజ్ఞాన సదస్సులో బాలసదన్ లోని సిబ్బందితో కలిసి ముచ్చటించారు. పిల్లలు బాల్యం నుండే మంచి నడవడికను అలవర్చు కోవాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. వివిధ సౌకర్యాలను పరిశీలించారు. డార్మిటరీలు,మరుగుదొడ్లు, వంటశాలలు మరియు స్టోర్‌రూమ్‌లు, పరిశుభ్రత, పిల్లలకు అందించే ఆహారం నాణ్యతగా ఉండేలా చూడాలని, దోమల బెడద వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. ఎలాంటి న్యాయ పరమైన సలహాలు అవసరమైన సంప్రదించాల్సిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. చంద్ర మోహన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. సతీష్, ఆర్. విజయ్ కృష్ణ, సీహెచ్.అనురాధ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, డిఎల్ఎస్ఏ సూపరిండెంట్ వెంకన్న పాల్గొన్నారు.

# రైతు నాయకుడు రాజిరెడ్డి మృతి తీరనిలోటు

**-సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి**



**చురకలు విలేకరి, కోరుట్ల, మే17** : రైతు సంఘమునకు కమ్యూనిస్టు పార్టీకి నిబంధనతో కట్టుబడి పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన దూలూరు గడ్డం రాజిరెడ్డి మృతి రైతాంగానికి కమ్యూనిస్టు పార్టీకి తీరంలోని ఆయన సేవలు మరువలేని సిపిఐ జాతీయా నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పార్టీ సమావేశం అనంతరం కథలాపూర్ మండలంలోని భూషణరావు పేట గ్రామానికి చెందిన కమ్యూనిస్టు యోధుడు సీనియర్ నాయకుడు రైతాంగ సమస్యల కోసం నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే చెన్నవేని రాజేశ్వరరావు దేశవేని చిన్న మల్లయ్యల సహచరుడిగా, రైతు కూలీల బీడీ కార్మికుల సమస్యలను పరిష్కార దిశలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో తనదైన శైలిలో పనిచేసే ఉద్యమించాడని ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని, ఆయన సేవలను కొనియాడారు. భార్య కుమారుడు శేఖర్ ను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దగ్గర్ల మాజీ గ్రామ వార్డు సభ్యులు రైతు బిడ్డ మున్నూరు కాపు మండల ప్రధాన కార్యదర్శి పాత్తే పు గంగాధర్ గారి భార్య మానస ఇటీవల మరణించడంతో వారి కుటుంబం సభ్యులు మరియు గంగాధర్ ను పరామర్శించి చిత్రపటాలకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత లోక బాపురెడ్డి, సిపిఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు చెన్న విశ్వనాథం, సిపిఐ కార్యదర్శి వెన్న సురేష్, ఏఐటీయూసీ జిల్లా నేతలు సుతారి రాములు, ఎండి ముక్రం, రామిల్ల రాంబాబు, సిపిఐ కథలాపూర్ మండల నేతలు చిన్నవేణి దశరథం, భూమారెడ్డి, మురళి, మేరా భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే,17** : కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతం లో ఈరోజు జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు కూడా సంపన్న వర్గాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రము లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిం దని అన్నారు ఈ కార్యక్రమంలో జవ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ ఆడెపు మధు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డిరిజ్జు సైదుగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల రంగానికి కె.ఎల్.రావు ఎనలేని సేవలు

**-మే 18... డాక్టర్ కానూరి లక్ష్మణరావు వర్ధంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 – మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజనీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సిఇన్ ఇంజనీరింగ్) పొందినతొలివ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు.కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు.ఇంగ్లండ్ లోని బర్మింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. 1950 – 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు.ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు నమూనాలు తయారు చేశారు.నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు.ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది.ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 17 :** జగిత్యాల నూకపెల్లి డబుల్ బెడ్రూం లబ్దిదారులు శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చొరవతో డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంకులు, త్రాగునీరు సదుపాయం కల్పించడానికి నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, వరుణ్, భూషణం జగదీశ్వర్, గంగాధర్, వేణుగోపాల్, లావణ్య, తిరుమల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందజేత



**చురకలు విలేకరి, ఎండపల్లి, మే 17 :** ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన రెడ్డిమల్ల విజయ్ కుమార్ అనారోగ్య సమస్య బాధపడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిపి ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు. దీంతో స్పందించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.1లక్ష విలువ గల ఎల్ఓసిని మంజూరు చేయించారు.శనివారం మంజూరైన ఎల్టిసిని మండల నాయకులు బాధిత కుటుంబానికి అందించారు.ఎల్‌సీ మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, గోళ్ళ తిరుపతి, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్. గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టర్‌ను అభినందించిన బీజేపీ నాయకులు




**చురకలు విలేకరి, ధర్మపురి, మే 17 :** ఏసియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో జరిగిన పోటీల్లో ధర్మపురి పట్టణానికి చెందిన శ్యాంరావ్ ఐశ్వర్య 52 కిలోల కేటగిరి జూనియర్స్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు.బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు కుమారి ఐశ్వర్య కు కుటుంబ సభ్యులకు అభినందలు తెలుపుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఐశ్వర్య కు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, ఓరుగంటి చంద్రశేఖర్,బండారి లక్ష్మణ్, బెజ్జారపు లవన్, పల్లర్ల సురేందర్, తిరుమందాస్ సత్యనారాయణ, సంగి మాధవ్, దివిటి శ్రీధర్, మండలోజు సూరజ్, తోట శ్రీనివాస్, శ్యామ్ రావు నాగులు, కాశెట్టి హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ స్వేచ్ఛకు ప్రతిబింబం... గుడిపాటి వెంకట చలం

**-మే 18...చలం జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

తెలుగు సాహిత్యంలో సాంప్రదాయానికి మించిన ప్రశ్నించే ధోరణి, ఆత్మ పరిశీలనతో కూడిన తాత్వికతకు ప్రతీకగా నిలిచిన రచయిత గుడిపాటి వెంకట చలం. ఆయన రచనలు నాటి తెలుగు సమాజాన్ని గణనీయంగా కదిలించాయి. స్త్రీల జీవితాలలోని మౌనాన్ని గొంతెత్తించి మాట్లాడించిన మానవతావాది, భావ చిత్రకారుడు చలం సాహిత్య జీవితం అనేక ధీమతులకి మూల పునాది. ఆత్మవేదన రచయిత అయిన చలం కలం ద్వారా ఆడవారి బాధలకు స్వరం వచ్చిందంటే అతిశయోక్తి కాదు. చలం రాసిన ప్రతి పంక్తిలో ఒక ఆత్మ అన్వేషణ, ఒక్కో వాక్యంలో ఒక తాత్విక యాత్ర దర్శనమిస్తుంది. 1894 మే 18న మద్రాసు ప్రెసిడెన్సీ లోని వల్లూరి పాలెంలో జన్మించిన చలం, సంపన్న బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. తండ్రి కొమ్మూరి సాంబశివరావు, తల్లి



వేంకట సుబ్బమ్మ. కానీ తన తాత గుడిపాటి వెంకట రామయ్య దత్తత తీసుకోవడంతో "గుడిపాటి" ఇంటిపేరు అయింది. బాల్యంలోనే ఇతిహాస, పురాణాలపై ఆసక్తి పెరిగింది. తండ్రి తల్లిపై చూపిన కఠినత,చెల్లెలి బాల్య వివాహం వంటి అనుభవాలు అతని లోపల ఒక ప్రశ్నించే మానసికతకు బీజం వేశాయి. 1911లో పిఠాపురం మహారాజా కళాశాలలో చేరిన చలం, అక్కడి బ్రహ్మ సమాజ ప్రభావిత మేధావి రఘుపతి వెంకటరత్నం నాయుడు ద్వారా బ్రహ్మ వాదానికి ఆకర్షితుడ య్యాడు. తరువాత మద్రాసులో బి.ఎ. చదువుతుండగా,భార్య రంగనాయ కమ్మను సెయింట్ థామస్ కాన్వెంట్ స్కూల్‌లో చేర్పించి, ఆమెను స్వయంగా కాలేజీకి తీసుకెళ్లేంత పురోగామి మానసి కత ఉన్న వ్యక్తిగాచలం కనిపించారు. ఇది అప్పటి సమాజంలో సాహసమే! కాకినాడ కళాశాల ట్యూటర్‌గా ఉద్యోగం చేస్తున్నప్పుడు చలాన్ని వ్యక్తిగతంగా, సాహిత్యంగా మలచింది. రాజమండ్రిలో ఉండగా ఆలోచనల కోసం అద్దె ఇల్లు దొరకక పోవడం, పశువుల పాకలో నివాసం ఉండడం... ఇవన్నీ అతని నిరాశ, విప్లవాన్ని సంకేతాలుగా నిలి చాయి. ఇటీవలికాలంలో కూడా చలం రచనలు చదివితే – "మైదానం", "బ్రాహ్మణీకం", "అమీనా", "సావిత్రి" – ప్రతి నవలలో ఒక నిజమైన స్త్రీ క్షోభ, విముక్తి కోసం కొట్టుకుంటున్న హృదయ ధ్వని వినిపి స్తుంది. ఆయన వ్యాసాలు, కథలు, ఆత్మకథ "జీవిత యాత్ర"లో ఆయుధాల్లాంటి పదబలంగా నిలిచాయి .ఆయన శైలి ప్రత్యేకం. అశ్లీలతగా అభ్యంతరాలు వచ్చినా ఆయన రాసినది అసత్యం కాదు. అది అప్పటి నమ్మకాల నరాలను వేధించే నిజం. ఆయన వాక్యాలు సహజమైనా,వాటిలోని భావం ఆలోచన కలిగించేది. తాత్వికత, ప్రేమ, స్వేచ్ఛ – ఈ మూడు ఆయన రచనలకు మూలాధారాలు. అప్పటి సమాజం ఆయనను విమర్శించినా, చలం పట్టించు కోలేదు. టాగోర్, వివేకానంద, బ్రహ్మ సమాజ భావజాలంతో మానవతా విలువలు ఆయనకు బలాన్ని ఇచ్చాయి. చలం తన ఆత్మ విచారణను మాత్రమే కాదు, సమాజానికి అవసరమైన ప్రశ్నల్ని కూడా కలం ద్వారా లేఖనం చేశాడు. 1979 మే 4న చలం తిరువన్నామలైలో తాత్వికతలో లీనమై ప్రశాంతంగా మరణించారు. శేష జీవితాన్ని "అహం"ను అంగీకరించ కుండా గడిపారు. అదే ఆయన తత్వచింతనకు పరాకాష్ఠ. గుడిపాటి వెంకట చలం జీవితం ఒక విప్లవ సంచిక. ఆయన రచనలు సమాజానికి నీతులు చెప్పే రచనలు కావు. అవి ఆత్మ పరిశీలనకి ప్రేరణలు, స్వేచ్ఛ కోసం పోరాడే కలం పదాలు. స్త్రీలను పునఃపరి శీలించే దృష్టిని తెలుగు పాఠకులకు కల్పించిన ధైర్యవంతుడు చలం. నేటికీ ఆయన రచనలు చదివితే–మనలో ఉన్న సంప్రదాయాల మూలాలను ప్రశ్నించే శక్తి కలుగు తుంది. చలం... ఒక రచయిత కాదు, ఒక మానవతా భావం.

# దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

**- టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల డిమాండ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17 :** నిర్మల్ జిల్లా బాసర లో ఆలయ అర్చకుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన ప్రముఖ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లాలోని పవిత్ర బాసర ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై జరిగిన దాడిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారధి తెలిపారు. దైవసేవలో నిమగ్నమైన బ్రాహ్మణ పూజారి సంజీవ్ పై దాడి చేయడం అమానుషమని, మరొక మారు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డాక్టర్ సముద్రాల విజయసారథి కోరారు.

# జి ఎస్టీ అవగాహన సదస్సు విజయవంతం


**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 17 :** కరీంనగర్ పట్టణంలో శనివారం రోజు ఒక హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఒక రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ పై ఒక అవగాహన సదస్సు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి నిజామాబాద్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ జి రమేష్ ఈ కార్యక్రమానికి స్వభాధ్యక్షులుగా కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కే రవి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల సిరిసిల్ల జగిత్యాల్ పెద్ద పల్లి కరీంనగర్ వాణిజ్య పనుల శాఖకు సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్ స్థాయి నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు ఈ ఒక్క జిఎస్టి అవగాహన సదస్సులో పాల్గొన్న ఏ రవికుమార్ మాట్లాడు తూ ఎవరైనా వ్యాపారుస్తుడు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ లైసెన్స్ పొంద డానికి దరఖాస్తు పెట్టినట్లయితే వాణిజ్య పనుల శాఖకు సంబంధించిన ఏ సి టి ఓ అధికారి అతను దాఖలు చేసిన లైసెన్స్ ఫైల్ను అన్ని రకాలుగా డాక్యు మెంట్స్ సబ్మిట్ చేశాడా లేదా అని తనకి చేసుకొని అతను ఎక్కడ షాపు పెట్టుతున్నాడో అక్కడికి వెళ్లి ఆ యొక్క షాపు పెడుతున్న సొంతమ కాక కిరాయికు తీసుకున్నట్టయితే ఆ ఇంటి యజమాని కిరాయి ఇస్తున్న అగ్రిమెంటే విద్యుత్ బిల్లు మరియు షాపు పెట్టదల్చుకున్న ఇంటి యజమాని షాపు హౌస్ నెంబర్ మున్సిపల్‌కు సంబంధించిన టాక్స్ చెల్లించిన రిసిప్ట్ బ్యాంక్ అకౌంట్ పాన్ కార్డు అతని ఫోటో అన్ని రకాల పేపర్లను తనకి చేసిన తర్వాతనే అతనికి గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ లైసెన్స్ ఇవ్వాలి మరియు అతను ఎక్కడైనా గతంలో వ్యాపారం చేశాడా లేదా అని అతని ఆధార కార్డు ద్వారా అతని వివరాలు తెలుసుకోవాలి అతను లైసెన్స్ పొందిన తర్వాత ప్రతినెల రిటన్ సబ్మిట్ చేయాలి ఒక నెలలో ఎంత వ్యాపారం చేశాడో దానికి తగిన టాక్స్ చెల్లించాలి అని ఆయన తెలియజేశారు నిజామాబాద్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ జి రమేష్ మాట్లాడుతూ ఒక్కొక్క వ్యాపారి ఎంత వ్యాపారం చేస్తున్నాడు దానికి తగిన అన్ని రకాల టాక్స్ లు చెల్లిస్తున్నాడా లేదా అని ప్రతిసారి అధికారుల దృష్టి వ్యాపారులు చేస్తున్న వ్యాపారస్తులకు సంబంధించిన వ్యాపారం కొరకు లైసెన్స్ పొంది అదే వ్యాపారం చేస్తున్నాడా లేక ఇంకో వ్యాపారం చేస్తున్నాడా అని తనకి కూడా అధికారులు తీయాలి ఎవరైనా వ్యాపారం చేసేటప్పుడు టాక్స్ ఎక్కువ గట్టి తక్కువ వ్యాపారం చేసినట్టు రిటన్స్ దాఖలు చేస్తే దానిని అన్ని రకాలుగా తనకిల్లు చేయాలి వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి మాట్లాడుతూ ఆడిట్ చేసేటప్పుడు ఎలా చేయాలి వ్యాపారస్తుడు ఎంత వ్యాపారం చేశాడు మనకు ప్రతినెల దాఖలు చేసిన రిటన్స్ మరియు సంవత్సరానికి అతను ఎన్ని లక్షల టర్నవర్ చేశాడు దానికి బట్టి మనము వ్యాపారస్తుని వ్యాపారానికి సంబంధించిన రిటర్న్స్ దాఖలు చేసిన దానిని అన్ని కోణాలలో తనకి చేసి అప్పుడు అసెస్మెంట్ ఆర్డర్ పాస్ చేయాలి ఆడిట్ చేసేటప్పుడు కూడా అన్ని రకాలుగా తనకీలు చేయవలసిన బాధ్యత వాణిజ్య పనుల శాఖ అధికారుల మీద ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వాణిజ్య పనుల శాఖ నిజామాబాద్ జాయింట్ కమిషనర్ జి రమేష్ కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఏ రవికుమార్ లకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలావుద్దీన్ ఉపాధ్యక్షులు ఏ అనిల్ కుమార్ మొహమ్మద్ అబ్దుల్ బారి శంకర్ శ్రీనివాస్ కృష్ణవేణి రజిత సునీత విష్ణు వెంకటరమణ ప్రవీణ్ రెడ్డి ముప్పిడి శ్రీనివాస్ నరేష్ వాణిజ్య పనుల శాఖ అసిస్టెంట్ కమిషనర్లు చరణ్ మాధయ్య కవిత శైలజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాదయాత్రగా కొండగట్టుకు బయల్దేరిన స్వాములు



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 17 :** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన 17మంది హనుమాన్ మాలధారణ స్వాములు శనివారం కొండగట్టుకు పాదయాత్రగా బయలు దేరారు. కొండగట్టుకు బయలుదేరిన వారిలో కొప్పుల ప్రవీణ్, రంగు అజయ్,గుమ్ముల తిరుమల్లేశ్,కొండ సాయి నాథ్,రంగు మణి, సతీష్,తో పాటు తదితర మాల ధారణ స్వాములు ఉన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 17 :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వైద్య కళాశాల అతిథి గృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంత్రిని శాలువాతో సన్మానించారు.

## విమాన ప్రయాణానికి బయల్దేరిన ఆ ఇద్దరు విద్యార్థినులు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17 :** రామగిరి మండలం బేగంపేట హై స్కూల్ కు చెందిన విద్యార్థినులను పదవ తరగతిలో ఉత్తమ మార్కులు వస్తే వారిని విమాన ప్రయాణం చేపిస్తానని చెప్పి ఉత్తమ మార్కులు వచ్చిన ఇద్దరు విద్యార్థులను విమాన ప్రయాణానికి శనివారం తీసుకెళ్లారు. 10వ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన పాగాల రసిత (558)శ్రీమంతుల లోహిత(557) లను విమాన ప్రయాణం ద్వారా వైజాగ్ ప్రయాణానికి ఇచ్చిన మాట ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు మల్క రామ్ కిషన్ రావు కాగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు విమాన ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తానని జనవరి 26 2025న ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ వేదికపై ప్రకటించారు. అలాగే ఆయా విద్యార్థులను విమాన ప్రయాణానికి తీసుకెళ్లడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి**

**-పెద్దపల్లిలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17 :** పెద్దపల్లి లోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది. సమాన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహారించాడు.వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామిలు మాట్లాడారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకం గా, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై, మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా,రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు.నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయాన్ని అన్నారు.1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణకు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని, 1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు.2004 లో శాంతి చర్చలు జరిగాయి. వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడు.తెలంగాణ గురుంచి మాట్లాడితే,ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లిలలితక్కను 17 ముక్కలుగా నరికి చంపారని,గద్దర్‌ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురించేసిందని అన్నారు. హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు.ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు.కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఎఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ,గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,ఓపెన్ కాస్ట్‌లను రద్దు చేయాలనీ,రైతులు,కౌలు రైతులు, మహిళలు, విద్యార్థులు, అసంఘటీత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు.ఈ సందర్భంగా సభలో కింద తీర్మాణాలను ప్రతిపాదించారు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి పేర్కొన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామం లో అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు.ఓపెన్ కాస్ట్ లని రద్దు చేసి ఉపరితల గనులను పునారుద్దరించాలి అని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా లో శ్రమ దోపిడీకి గురవుతున్న ఇటుక బట్టి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలి.అవినీతి, అక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి అన్నారు. జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య ప్రధాన కార్యదర్శి గా పులిపాక రవీందర్ ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం సభ్యులుగా రాజు, అంజన్న,సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ మహాసభల కార్యక్రమం లో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి,విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్ గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్,బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.










## రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో దొంగతనం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 17 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఇరవేణి శివకుమార్ లతికా దంపతుల ఇంటిలో శనివారం సాయంత్రం గుర్తు తెలియని దొంగలు ఇంట్లో చొరబడి దొంగ తనానికి పాల్పడ్డారు. ఇంట్లోని బీరువాను తెరిచి దొంగిలించినట్లు సమాచారం.దొంగతనంలో ఈమేరకు దోపిడీ జరిగిందన్న వివరాలు తెలియ రాలేదు.దొంగతనం సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించిదర్యాప్తు చేపట్టారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై కేసు కొట్టివేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ 17 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు మరో 300 మంది పై అప్పటి కెసిఆర్ సర్కార్ పెట్టిన కేసు శనివారం కొట్టివేయడం జరిగింది. 23 ఆగస్టు 2017లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం భూసేకరణ రైతుల తరఫున శ్రీధర్ బాబు మాట్లాడగా విధులకు ఆటంకం కలిగించారని అలనాటి కేసీఆర్ సర్కార్ శ్రీధర్ బాబు తో పాటు ప్రస్తుత ప్రభుత్వ ముఖ్య సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు పై కేసు నమోదు చేశారు. వీరితోపాటు మరో 300 మంది రైతులు కాంగ్రెస్ నాయకుల పై అప్పటి బసంత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయాభి ప్రాయ సేకరణ సందర్భంగా అధికారుల విధులకు ఆటంకం కలిగించారని కెసిఆర్ ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన కేసును న్యాయస్థానం కొట్టివేసింది.ఎప్పుడూ న్యాయం తమ పక్షాన్ని ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.న్యాయం గెలిచి తీరిందని పేర్కొన్నారు.అలాగే ఇది రైతుల ప్రజల విజయమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 17 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సిరికొండ తిరుపతిరావు కుటుంబాన్ని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కుమారుడు అఖిల్ రావు మరణాన్ని తట్టుకోలేక తండ్రి తిరుపతిరావు తనువు చాలించడం దిగ్భ్రాంతికరమన్నారు. సుమారు రెండు మాసాల వ్యవధిలోనే తండ్రీకొడుకులిద్దరూ మరణించడం అత్యంత విషాదకరమని యన పేర్కొన్నారు. కొడుకును,భర్తను కోల్పోయిన శ్యామలను ఎమ్మెల్యే ఓదార్చారు. శ్యామల కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మన్నెంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్, పార్టీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పొట్ట శ్రీనివాస్ యాదవ్, బుర్ర కనుకయ్యగౌడ్ గ్రామ ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, నాయకులు మేడి అంజయ్య, తాళ్లపల్లి కొమురయ్య, శానగొండ నర్సింహస్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి మే) 17 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి గణపతి నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఇవి మరో రెండు రోజులు కొనసాగుతాయి. ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన ఆలయంలో గణపతి పూజ, రుత్విక్ వరణము, పంచగవ్య మేళనము కంకణ ధారణము, అఖండ దీపారాధన, అంకురార్పణము, స్థాపిత దేవతా హవనములు జలాధివాసము పూజాహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. మహిళలు తదితరులు ఆలయంలో పూజలను నిర్వహించడం జరిగింది.

# దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే 'పుట్ట' గతులు ఉండవు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, మే 17:-** దుద్దిళ్ళ కుటుంబాన్ని పుట్ట మధు విమర్శిస్తే పుట్టగతులు ఉండవని రొంపి కుంట కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామం కాంగ్రెస్ నాయకులు శనివారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావుతో ఓనమాలు నేర్చు కాంగ్రెస్ పార్టీతోనే జెడ్పిటిసి ఎంపీపీ అయ్యావని పేర్కొన్నారు. గత 16 నెలల్లో వేంపిగుంట గ్రామానికి 50 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిపాలన కాలంలోనే అభివృద్ధి చెందుతూ వచ్చిందని, గత 16 నెలల కాలంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంపూర్ణ సహారంతో రూ, 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రొంపికుంట గ్రామ కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్తిపాదనతోనే రొంపికుంట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్



ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే రొంపికుంట గ్రామంలో ఇందిరమ్మ గృహాలు 200లకు పైగా మంజూరు అయ్యాయన్నారు. ఇందులో ఇప్పటికే 50 మంది ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభించారని, ఇందులో కొంత మందికి మొదటి విడతగా రూ, లక్ష చొప్పున వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం కూడా జరిగిందన్నారు .రొంపి కుంట గ్రామ అభివృద్ధి కి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. దుద్దిల్ల కుటుంబంతోనే పుట్ట మధు రాజకీయంగా ఎదిగాడని నేడు వారి కుటుంబాన్ని విమర్శించే నైతిక హర్హత లేదన్నారు. .పుట్ట మధు ఎమ్మెల్యే గా, జడ్పి చైర్మన్ గా పదవులు నిర్వహించిన పదేళ్ల కాలంలో రొంపికుంట గ్రామ అభివృద్ధి కి చేసింది శూన్యమన్నారు. రొంపికుంటలో మరోమారు పుట్ట మధు మీటింగులు పెడితే.. పరిణామాలు వేరే విధంగా ఉంటాయని, ఇక పై దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శ్రీధర్ బాబుకు మా రొంపికుంట గ్రామం పై ఉన్న మమకారంతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారు, పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టారు. ఊరు అభివృద్ధికి శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధి పురోగతి సాధిస్తూ.. ముందుకు సాగుతుందని వెల్లడించారు. మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు.. అని కొనియాడారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇప్పుడు గింజ కటింగ్ లేకుండా దాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, రైతు బరోసా.. అందిస్తున్నాం.. రైతులకు బోనస్ అందజేస్తున్నాం.. రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంతోషంగా ఉన్నారాన్నారు. బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాంలో రొంపకుంట గ్రామ అభివృద్ధికి చేసిందేమిటో చెప్పగలరా.. మీ హయాంలో నయాపైసా అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల నరేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కట్కం రవీందర్, కట్కం నారాయణ, కోల నర్సాగౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, గుమ్మడి సతీష్, బాద్రపు శంకర్, చొప్పరి గట్టయ్య, తాళ్ళ లక్ష్మీనారాయణ, గుమ్మడి వెంకన్న, వడ్లకొండ అభి, గుమ్మడి రాజ్ కుమార్, కోల సత్తయ్య గౌడ్, వడ్లకొండ నర్సయ్య గౌడ్, పడాల మల్లేష్, పులిపాక మొండి, గన్నెవరపు నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17. :** కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిది లోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం నుండి నుండి ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. 18న ఆదివారం రోజు 9 గంటల ఐదు నిమిషాలకు శ్రావణ నక్షత్ర యుక్త మిధున లగ్నమున పిల్లి పల్లెలో గల పెద్దమ్మ దేవాలయంలో వేద స్వస్తి శాంతి పాలెం ప్రతిష్ట సంకల్పం కలశ గౌరీ భూపతి పూజ స్వస్తి నిర్వహించడం జరుగుతుంది. అలాగే పుణ్య వాచకం పంచ గర్య పాశన రక్షా బంధనం యాగశాల ప్రవేశం నవగ్రహ వాస్తు క్షేత్రపాల సర్వతో భద్ర మండల దేవతా స్థాపనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మండల స్థాపనలు జలదివాసం హారతి పుష్పం నాలుగు గంటలకు మహాసనాపన స్థాపిత దేవతల ఆహ్వానములు గణపతి హెూమం మూల మంత్ర పవనములు రుద్ర హెూమం తదితర వాటిని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఆరు గంటలకు కుంకుమ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును. ఈనెల 19న జగదాంబ మూర్తి మంత్ర ప్రతిష్టాపన శాంతి హెూమం మహా అన్న ప్రసన్న వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జూన్ 1న ఆదివారం రోజున పోచమ్మ బోనాలు గావు బలి. రెండో తేదీన ముదిరాజుల కుటుంబ సభ్యులకు మైలలు తీసుకొనుట ఊరు తిరిగే కార్యక్రమం అనంతరం రాత్రి పెద్దమ్మతల్లి ఒగ్గు కథ



ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మూడో తేదీన ఊరు పోచమ్మ లకు శుద్ధి నిర్వహిస్తారు. నాలుగో తేదీన పెద్దమ్మ బోనాలు పూల బాంధవులు తీస్తారు. ఐదున గురువారం రోజు బలి కార్యక్రమం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ముగింపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా ఆలయంలో వివిధ విగ్రహాల ను ఏర్పాటు చేశారు ఇందులో



ధర్మరాజు భీముడు అర్జునుడు నకులుడు సహదేవుడు పంటి విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిషాపనకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

# ఘనంగా శివ సాయి మందిర ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 17 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ శివ సాయి మందిరం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్వస్తి శ్రీ విశ్వా వాసు నామ సంవత్సర వైశాఖ పంచమి శనివారం ఉదయం పుణ్యహ వాచనము నవగ్రహ పూజ హోవనం పూర్ణహుతి రిత్విక్ సన్మానము జరిపించారు. ఆలయ అర్చకులు శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సాయిబాబా విగ్రహానికి అభిషేకంలు నిర్వహించారు, అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి తీర్థప్రసాదం వితరణ చేశారు. అనంతరం



అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా ను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు బాల్రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడ్, పొన్నాల తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి అంజి రెడ్డి లు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శివ సాయి బాబా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ ఫీర్ బాబా, ఆలయ కమిటీ ప్రతినిధులు పొన్నాల మల్లారెడ్డి, కోలా నరసయ్య, మామిండ్ల తిరుపతి బాబు, పొన్నాల బాల్రెడ్డి మేడిశెట్టి శ్రీనివాస్, సలువాజీ శ్రీనివాసరావు , పులి రమేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## పెద్దమ్మ తల్లి ఆలయానికి 10 వేల రూపాయలు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17:** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి 10, 116 రూపాయలను గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ శనివారం అందజేశారు. తనవంతుగా పెద్దమ్మ తల్లికి సహాయం చేయడం జరిగిందని శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి శేఖర్, మబ్బు శంకర్, పిడుగు భీమలింగు, పిట్టల తిరుపతి, పిల్లి రాజు ,చెప్పాల సమ్మయ్య, చొప్పరి సది, పిడుగు స్వామి, చొప్పరి సంతు ,పిట్టల బాలకృష్ణ, చొప్పరి ఓదెలు, పిల్లి మల్లయ్య, పిట్టల సది పిల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పతకం సాధించిన మెట్టు హాసినికి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మే 17.** పెద్దపల్లి జిల్లాలోని మంథని కి చెందిన మెట్టు హాసిని నీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శీను బాబుల ఆదేశాల మేరకు శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవలే మలేషియాలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన హాసిని మరియు మాస్టర్ కావేటి సమ్మేళనం ఘనంగా సన్మానించారు. వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోటిగర్ కిషన్ జి, బండారి ప్రసాద్ ,మంథని సురేష్, గుండా రాజు, అజీమ్ ఖాన్ పరుశమేనమోహన్ ,గుడిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, గొర్ల శ్రీనివాస్ యాదవ ,మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, పూదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, పాముల సదానందం, వంగల తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి ఊరేగింపు.



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17.** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని శనివారం పిల్లి పల్లెలో ఊరేగించారు. ఇందులో భాగంగా ముందుగా భాజా భజంత్రీల మధ్య గ్రామంలో తిరుగుతూ పాలపో రక ను ఊరేగించారు. అనంతరం దేవాలయం వద్ద పచ్చని పందిరి వేశారు. మహిళలు పచ్చని పాల పోరక వెంట మంగళ హారతులతో ఊరేగించారు. కాగా రెండు రోజులపాటు పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ముదిరాజ్ కుల బాంధవులు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో కళావిహీనమైన కరీంనగర్

**-ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించ కుంటే ప్రజల తరపున ప్రభుత్వం పై ఉద్యమం చేపడుతాం**

**-అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి**

**- రేషన్ కార్డులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 17:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ శనివారం రోజున జిల్లాలో నిలిచిపోయిన పనులను ప్రారంభించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పెండింగ్ పనులకు సంబంధించి తుది నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేశారు. సమస్యలపై సుమారు అరగంట సేపు సమావేశమై వారికి సమస్యలను వివరించారు. అనంతరం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ..కరీంనగర్ సమస్యలపై ఇప్పటికే ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలను సమర్పించామని.. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన కూడా స్పందించే నాథుడే కరువయ్యాడన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, జిల్లాకు ఎవరో ఇన్చార్జి మంత్రి ప్రజలకు తెలియడం లేదన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పైన అధికారులతో ఒక రివ్యూ సమావేశం నిర్వహించిన దాఖలు లేవన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కరీంనగర్ జిల్లా ఇష్టమైన జిల్లా అని కరీంనగర్ జిల్లా అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి జిల్లాను అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కళకళలాడిన కరీంనగర్... కాంగ్రెస్ పాలనలో కళావిహీనమైందన్నారు. కరీంనగర్ ప్రస్తుతం అభివృద్ధిలో కాకుండా అవినీతిలో ముందుదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలోనే కేటాయించిన నిధులతో అభివృద్ధి చేపట్టాలని కోరుతున్నామని, ఇదే ప్రభుత్వానికి చివరి హెచ్చరిక అని.. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ప్రజల తరపున ప్రభుత్వంపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మాప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరంలో ఎక్కడ మట్టి రోడ్లు కనబడకుండా సిసి రోడ్లు నిర్మించామని గుర్తు చేశారు. సీఎం అస్యూరెన్స్ నిధుల కింద 55 రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని కానీ ఆపనులను ప్రస్తుతం ప్రభుత్వం నిలుపుదల చేసిందని మండిపడ్డారు. వాటి పనులను ప్రారంభించి పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరాను చేపట్టామని, అదేవిధంగా 24గంటల నీటి సరఫరాను ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని కానీ ప్రస్తుతం గత ఆరు రోజులుగా కరీంనగర్ పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో మంచినీరు ఇవ్వడంలేదని.. మంచినీరు రావడంలేదని అధికారులను ప్రశ్నిస్తే మోటర్లు కాలిపోయాయని సమాధానం ఇచ్చారని, కనీసం ప్రజలకు త్రాగునీరు ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. వెంటనే మోటార్లను మరమ్మత్తు చేసి ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డంపుయార్డు సమస్యను ఇప్పటివరకు పరిష్కరించలేదని, అదేవిధంగా నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు వెలగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ గుడ్డిదీపమైందన్నారు. కరీంనగర్ లోని కేబుల్ బ్రిడ్జి పైన ఏర్పాటు చేసినటువంటి డైనమిక్ లైటింగ్ వెలగడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేబుల్ బ్రిడ్జి పైన వీకెండ్ మస్తీ నిర్వహించే వాళ్ళమని.. కానీ ఇప్పుడు బ్రిడ్జి పైన వీకెండ్ కుస్తీ జరుగుతుందన్నారు. జీవో నెంబర్7 ప్రకారం ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, అనర్హులకు కేటాయిస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బోధన్ ఎంఐఎం నూతన అధ్యక్షుడిని

# సన్మానించిన గులాం అహ్మద్



**కరీంనగర్, మే 17:** నిజామాబాద్ జిల్లా బోధన్ ఎంఐఎం పార్టీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ ఇలియాస్ ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పూలమాలలు శాలువాలతో సన్మానించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే వారికి తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ వద్ద ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నిర్మాణం కోసం బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేసినప్పుడే అధిష్టానం వద్ద మెరుగైన ఫలితాలతో గుర్తింపు ఉంటుందన్నారు. వ్యక్తుల కోసం కాకుండా కేవలం పార్టీ బలోపేతం కోసమే అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని సలహా ఇచ్చారు. తొలిసారి తన నివాసానికి వచ్చిన కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ను సైతం బోధన్ ఎంఐఎం నూతన అధ్యక్షుడు ఇలియాస్ పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ సమీర్ నాయకులు హసన్, సాజిద్, కరీంనగర్ ఎంఐఎం నాయకులు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, మహమ్మద్ ఫసియుద్దీన్ ఖలీద్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 17 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెకు చెందిన పిడుగు రాములు కు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 2,50,000 రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. అనారోగ్య సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆర్థిక స్తోమత లేకపోవడంతో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి ద్వారా ఎల్ఓసిని మంజూరు చేయించి బాధితునికి అందజేయడం జరిగింది. 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ వో సి మంజూరు చేయించిన శ్రీధర్ బాబుకు రాములు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఆదుకుంటానని ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు.

# రైతుల ఆరోపణలపై ఆర్డీవో విచారణ



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 17:** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతులు బోయిని గణేష్, దేవేంద్ర, కొమురయ్య తమ భూమికి పట్టాదార్ పాసుబుక్కులు ఇవ్వడం రేపు లేదని ఇటీవల కలెక్టర్ ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుల సమక్షంలో రికార్డులు పరిశీలించారు. ఇందులో బోయిని కొమురయ్య కుటుంబానికి 2012 నాటికే 5.07 ఎకరాల పట్టా భూమి ఉందని గుర్తించారు. సర్వేనంబర్ 215లోగల ప్రభుత్వ భూమిలోని 28 గుంటలకు 2013లో పట్టా జారీ అయ్యిందని, సదరు సర్టిఫికెట్కు సంబంధించి కార్యాలయంలో ఎలాంటి రికార్డు నమోదు కాలేదని నిర్ధారణకు వచ్చారు. డిస్ట్రిబ్యూషన్ రికార్డ్ (డీఆర్)లో కూడా లేదని, అసైన్మెంట్ రిజిస్టర్ కూడా ఎలాంటి ఆధారాలూ లభించలేదన్నారు. పట్టా సర్టిఫికెట్లో 2966 ఫైల్ నంబర్ మాత్రమే వేశారని, డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్లో అప్పటివరకు కనీసం పట్టా సర్టిఫికెట్లు నంబర్ కాలేదని వివరించారు. అసైన్మెంట్ పట్టా సర్టిఫికెట్లో వాస్తవం లేదన్నారు. ఇందులో తహసీల్దార్ రమేశ్కు సంబంధమే లేదని, వారి ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. పూర్తి నివేదికను కలెక్టర్కు అందిస్తానని తెలిపారు.

## ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ మే 17:** మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.


**THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD, JAGTIAL.**
(Multi State Co-Operative Bank) (MSCS/CR/1290/2019)
#1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road, JAGTIAL-505 327 (Dist.) TELANGANA.

**ELECTION NOTIFICATION**

All the Member's of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial are hereby informed that, I have been appointed as Returning Officer for the Gayatri Co-Op. Urban Bank Ltd., Jagtial to conduct elections for Board of Directors and Office Bearers under Multi State Cooperative Societies Act 2002 and MSCS Rules 2002, as amended with MSCS Act & Rules 2023 by the Cooperative Election Authority, Ministry of Cooperation, Government of India, New Delhi, vide its Orders No. 12011/204/2024, dated: 31-12-2024. As per the election programme given by the competent authority, the election will be conducting on 08-06-2025, from 8.00 AM to 4.00 PM, as per the following Schedule programme, to elect 11 Directors of the Board of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial as per provisions of the Bye-Laws of the said Bank and Rule, 19 of Multi State Co-Operative Societies Rules, 2002 as amended in 2023 with MSCS Rules as 2023.The Following is the Detailed Election Programme/Schedule to elect the Board of Directors of the Gayatri Co-operative Urban Bank Ltd., Jagtial:

1. a) Name of the Bank: The Gayatri Co-Operative Urban Bank Ltd.,
b) Registered No. : MSCS/CR/1290/2019.
c) Address of the Bank (Registered Office): #1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road Jagtial Town, Dist:Jagtial, Telangana State.
2. Mode of Election: By Secret Ballot
3. Number of Directors to be elected: General-08, SC/ST-01, Women-02. Total-11

**DETAILED PROGRAMME/SCHEDULE**

| Date | Time | Programme | Place |
|---|---|---|---|
| 16-05-2025 Fri | 11:00 AM | Publication of Provisional List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. And in the Notice Board Menu of Website of the Bank (www.gayatribank.in/notice-board/) |
| 17-05-2025 to 20-05-2025 Sat to Tue | 11:00 AM to 3:00 PM | Time Window for Raising Objection to the Provisional List | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 21-05-2025 to 23-05-2025 Wed to Fri | 11:00 AM to 03:00 PM | Scrutiny of Objection received to the Provisional List (if any) | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 24-05-2025 Sat | 11:00 AM | Publication of Final List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 26-05-2025to 30-05-2025 Mon to Fri | 11.00 AM to 03.00 PM | Issue and Filing of Nomination Form | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 30-05-2025 Fri | 5.00 PM | Publication of total List of Nominations Received. | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 11:00 AM to 03:00 PM | Scrutiny of Received Nomination Forms | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 5:00 PM | Publication of List of Valid Nominations | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 11:00 AM to 03:00 PM | Withdrawal of Nominations | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 5:00 PM | Publication of Final List of Contesting Candidates | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 08-06-2025 Sun | 08:00 AM to 04:00 PM | Polling | listed below |

1. **Government Old High School**, Old Busstand, Jagtial. (For voters of Jagtial Main, Jagtial Town, Koratla, Metpally, Raikal, Dharmapuri, Dharmaram, Gollapally, Pegadapelly, Mancherial, Naspur, Mandamarri, & Bellampally, Karimnagar Main, Karimnagar Town, Husnabad, Siricilla, Vemulawada, Jammikunta, Peddapally, Godhavarikhani, Armoor, Nirmal, Nizamabad, Branches) 2. **The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Vidya Nagar:** # 2-1-565, Vertex Padigram Complex, University Road, Vidyanagar, Hyderabad - 500044. (For Voters of Dilsukhnagar, LB nagar, Nagaram, Vidyanagar, Jawarhamagar, Meerpet, Koti (Hyderabad), KPHB Colony, Manikonda, Boduppal, Kompally, Kukatpally, Narsingi & Sangareddy Siddipet, Kamareddy, Warangal, Hanamkonda, Bheemaram, Bhongir, Alair, Yadagirigutta, Jangaon, Thirumalgiri Khammam, Kodad, Khanapuram Haveli, Yellandu, Kothagudem, Palwancha, Mahaboobabad & Mothkur Branches Branches (3. **The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Bhimavaram:** # 23-4-77, Gouse Saheb Street, Town Hall Road, Bhimavaram, West Godhavari District - 534 201, Andhra Pradesh. (For Voters of Bhimavaram, Srirampuram, Vijayawada Main , Vijayawada Town, Guntur, & Nuzividu, Branches).

| | | | |
|---|---|---|---|
| 10-06-2025 Tue | 08:00 AM onwards | Counting of votes | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 13-06-2025 Fri | After Approval of Cooperative Election Authority New Delhi on Format 18M | Declaration of Result of Board of Directors | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |

**ELECTION PROGRAM OF OFFICER BEARER**

| | | | |
|---|---|---|---|
| 14-06-25 Sat | After Declaration of Results of Board Members Election | Announcement of Election Schedule I. Time window for filing nominations II. Scrutiny of nomination papers III. Time and date for withdrawal IV. Display of List of the contesting candidate and schedule of election. | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 16-06-2025 Mon | 11:00 AM Onwards | Meeting of Newly Constituted Board & Publication of List for Valid Nominations, Polling (if Required) | Head Office, Conference Hall, 4 Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| After approval of Cooperative Election Authority, New Delhi on Format 18N | | Declaration of Result of Election of Office Bearers | |

Note:1.All the members of the Bank may verify the list of members eligible to vote, kept available with the Head Office and its Branches as per the notice displayed on the Notice Board of the Bank, and also available at www.gayatribank.in/notice-board/ [redacted]

Date: 16-05-2025 Sd/- B. Satya Prasad,IAS, DIST COLLECTOR, JAGTIAL/RETURNING OFFICER